క్లుప్తంగా

మంగమ్మతల్లిని దర్శించుకున్న భక్తులు

బుట్టాయగూడెం: మండలంలోని మారుమూల గ్రామమైన కామవరం అటవీ సమీపంలో కొలువై ఉన్న గుబ్బల మంగమ్మతల్లిని ఆదివారం తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన పలువురు భక్తులు దర్శించుకున్నారు. లారీలు, ఆటోలు, ద్విచక్రవాహనాలలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

కప్పల ఊరేగింపు



రాళ్లకుంటలో కప్పలను ఊరేగిస్తున్న గ్రామస్తులు

ద్వారకాతిరుమల: వర్షం కురవాలని కోరుతూ మండలంలోని రాళ్లకుంటలో ఆదివారం కప్పలను ఊరేగించారు. ముందుగా గ్రామస్తులు కప్పలకు పసుపు, కుంకుమలతో పూజలు నిర్వహించారు. అనంతరం ఒక కర్రకు మామిడి ఆకులు, గుడ్డను కట్టి, అందులో కప్పలను ఉంచి, డప్పు వాయిద్యాల నడుమ గ్రామంలో ఊరేగించారు. అనంతరం మహిళలు బూర్గులమ్మ ఆలయం వద్దకు చేరుకుని అమ్మవారికి పూజలు, జలాభిషేకాన్ని నిర్వహించారు. ఆ తరువాత వర్షాలు సమృద్ధిగా కురవాలని మొక్కుకుని, కప్పలను ఆలయం పక్కనున్న చెరువులో విడిచిపెట్టారు.

ఓటర్ల జాబితా పరిశీలన

పెదవేగి : రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఓటర్ల జాబితా క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు పెదవేగి తహసీల్దార్ ఎస్ నాగరాజు తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాలో డోర్ నంబర్-0 గా నమోదైన ఓటర్లకు వారి వద్ద నుంచి సంబంధిత జెరాక్స్ కాపీలను తీసుకొని వారికి ఫారం 8 నమోదు చేస్తామని నాగరాజు చెప్పారు. ఈ సందర్భంగా ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో తహసీల్దార్ సుడిగాలి పర్యటన చేశారు. ఒక పోలింగ్ కేంద్రంలో ఒకే డోర్ నంబరుతో 10 కన్నా ఎక్కువ ఓట్లు ఉన్న ఓటర్లను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి వారి వద్ద నుంచి ఆధార్ కార్డు, ఇంటి పన్ను రసీదులను తీసుకొని వాటిని ఫారం 8 ద్వారా సరియైన డోర్ నంబరుకు మార్పు చేస్తున్నామని తహసీల్దార్ అన్నారు. ఓటరు మరణిస్తే ఫారం 7 నమోదు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో దెందులూరు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వీవీ సత్యనారాయణ, మండల తహసీల్దారు యస్. నాగరాజు, ఎంపీడీఓ రాజ్ మనోజ్, సూపర్ వైజర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు, బూత్ లెవెల్ అధికారులు పాల్గొన్నారు.

22న రౌండ్ టేబుల్ సమావేశం

ఏలూరు (టూటౌన్): పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని కోరుతూ ఈ నెల 22న వామ పక్ష పార్టీల ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు సీపీఎం, సీపీఐ, న్యూడెమోక్రసీ పార్టీల నాయకులు తెలిపారు. అదేరోజు ఏలూరు జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నాయి. ఆదివారం సాయంత్రం సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆఫీసులో సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ.రవి, సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, న్యూడెమోక్రసీ జిల్లా అధికార ప్రతినిధి యు.వెంకటేశ్వరరావు అధ్యక్షతన వామపక్ష పార్టీల సమావేశం నిర్వహించారు. నాయకులు బండి వెంకటేశ్వరరావు, పళ్ళెం కిషోర్, బద్దా వెంకట్రావు పాల్గొన్నారు.

హైందవ సంస్కృతిని ప్రతి ఒక్కరూ కాపాడాలి

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): వారసత్వ సంపదగా వచ్చిన పండగలు, ఉత్సవాల నిర్వహణ ద్వారా హైందవ సంస్కృతి సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ కాపాడాలని మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల నాని అన్నారు. ఆదివారం ఆళ్ల నాని క్యాంపు కార్యాలయంలో జ్వాలా పహారేశ్వర స్వామి చిల్లర కూరగాయల వర్తక సంఘం నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలకు ఆహ్వానించేందుకు వర్తక సంఘం నాయకులు ఆళ్ల నానిని కలిశారు. ఈ సందర్భంగా వారు ఆహ్వాన పత్రికను ఆళ్లనానికి అందించారు. ఈ సందర్భంగా ఆళ్ళ నాని మాట్లాడుతూ భారతీయ సంస్కృతి ప్రపంచంలోనే చాలా గొప్పదని, విదేశీయులు సైతం ఆకర్షితులవుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు బొద్దపు గోవిందు, కోలా భాస్కరరావు, అగ్రహారపు శివ, కర్రా చిన్న, బోండా రాజా, తుంపాల గంగాధరరావు, పొలిమేర రాజు, ఏ. ప్రసాదు, మొండెపు లక్ష్మణ, పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకే కాపుల మద్దతు

దెందులూరు: రాష్ట్రంలో కాపులంతా వైఎస్సార్ సీపీతోనే ఉంటారని సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకంతో పాటు కాపునేస్తం గతంలో ఏ ముఖ్యమంత్రి అమలు చేయలేదని వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యులు, దెందులూరు నియోజకవర్గం కాపు సంఘం అధ్యక్షుడు పోకల రాంబాబు అన్నారు. ఆదివారం ఆయన దెందులూరులో మాట్లాడుతూ రాష్ట్రంలో కాపుల అభివృద్ధి, స్వయం ఉపాధి, సామాజిక, రాజకీయ రంగాల్లో గతంలో ఎన్నడూ చేయని విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యంత ప్రాధాన్యతనిచ్చారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో సీఎం వైఎస్ జగన్‌ను వైఎస్సార్ సీపీని కాపులంతా ఆశీర్వదిస్తారన్నారు. నాల్గవ విడత కాపునేస్తం పథకం లబ్ధిదారులకు నగదును లబ్ధిదారుల బ్యాంకు అకౌంట్‌కు జమ చేసినందుకు కాపు సంఘం తరపున ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

చవితి పండుగకు సిద్ధం



కొయ్యలగూడెం : వాటర్ ట్యాంక్ వద్ద మట్టి గణనాథుల ప్రతిమల పంపిణీ



చింతలపూడి: భక్తుల కోసం సిద్ధంగా ఉన్న పూజా సామాగ్రి



జంగారెడ్డిగూడెం : ఏలూరు రోడ్డులో మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

ద్వారకాతిరుమల: మండలంలో వాడవాడలా వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు సర్వం సిద్ధం చేశారు. ఒక్క ద్వారకాతిరుమలలోనే దాదాపు 12 ప్రాంతాల్లో ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా జరుపనున్నారు. ఇప్పటికే కమిటీ సభ్యులు మందిరాలను నిర్మించి, ఆకర్షణీయంగా ముస్తాబు చేశారు. ద్వారకాతిరుమలలోని చెరువు వీధి, సొసైటీ పెట్రోల్ బంకు వద్ద, గ్రంథాలయ సమీపంలోను, శ్రీవారి దేవస్థానం పాఠశాల వద్ద, ఆర్చిగేటు కూడలిలో మందిరాలను నిర్మించి, సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. తిమ్మాపురంలో ఉత్సవ ఏర్పాట్లను కమిటీ సభ్యులు భారీగా చేశారు. పలు ప్రాంతాల్లో కొలువుదీరనున్న గణేష్ విగ్రహాలు ఆదివారం రాత్రికి లక్ష్మీపురం ఆలయానికి చేరుకున్నాయి. సోమవారం ఉదయం వీటిని కమిటీ సభ్యులు ఊరేగింపుగా తీసుకెళ్లి, మందిరాల్లో నెలకొల్పనున్నారు. ఇదిలా ఉంటే ఆదివారం మధ్యాహ్నం నుంచి స్థానిక గుడి సెంటర్‌లో పత్రి, పూలు, పండ్లు, మట్టి వినాయకుని బొమ్మల విక్రయాలు జోరుగా సాగాయి.

చింతలపూడి: చిన్నపిల్లల దగ్గర నుంచి పెద్దల వరకు ప్రతిఒక్కరూ ఎంతో ఇష్టంతో జరుపుకునే పండుగ వినాయక చవితి. సోమవారం చవితి ఉత్సవాలు ప్రారంభం కానుండడంతో ఆదివారం పట్టణంలో పండగ వాతావరణం నెలకొంది. పూజాసామాగ్రి కొనుగోళ్ల కోసం భక్తులు బారులు తీరారు. వివిధ ఆకృతుల్లో తయారు చేసిన మట్టి వినాయకుని విగ్రహాల అమ్మకాలు జోరందుకున్నాయి. బోసుబొమ్మ సెంటర్ నుంచి శివాలయం వరకు గణపతి విగ్రహాలు, పూజాసామాగ్రి కొనుగోలు చేసే భక్తులతో సందడి నెలకొంది. ఇప్పటికే నవరాత్రి ఉత్సవాల కోసం వివిధ కూడళ్లలో గణేష్ ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో పందిళ్ళు వేసి ఏర్పాట్లు చేశారు. కాగా ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ఉత్సవాలు నిర్వహించుకోవాలని సీఐ ఎంవీఎస్ మల్లేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

మట్టి గణనాథుల పంపిణీ

కొయ్యలగూడెం: పరింపూడి పంచాయతీ వాటర్ ట్యాంక్ రామాలయం వద్ద మట్టి గణనాథుల విగ్రహాల పంపిణీ నిర్వహించారు. స్వర్గీయ పోతన శేషగిరిరావు జ్ఞాపకార్థం అందజేసిన నాలుగు వందలకు పైగా ప్రతిమలను యువజన నాయకులు మేకల సత్యతేజ, మాస్టర్ కొండముది మేఘన్, ఆర్యవైశ్య జిల్లా కోఆర్డినేటర్ సొలసా సుధాకర్ పంపిణీ చేశారు.

జంగారెడ్డిగూడెం: స్థానిక ఏలూరు ఓడ్డులో చామర్తి శ్రీరాములు నిర్వహణలో మట్టి గణేష్ ప్రతిమలను పంపిణీ చేశారు. మల్లాది సీతారామారావు, దాకారపు కృష్ణ, పీవీ కృష్ణారావు, ధనకుమార్, వెలివెల పెద్దిరాజు, చల్లారి మాణిక్యాలరావు, మనోజ్, తదితరులు పాల్గొన్నారు. అలాగే మానవత జిల్లా కన్వీనర్ శ్రీమతి త్రిపుర రమేష్ ఆర్థిక సహకారంతో కొత్త బస్టాండ్ సెంటర్‌లో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు.

చవితి మండపాలపై నిఘా

కామవరపుకోట: శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా ప్రతి ఒక్కరూ వినాయక చవితి పండుగ ఉత్సవాలను సంతోషంగా జరుపుకోవాలని తడికలపూడి ఎస్సై జయబాబు సూచించారు. మండలంలో ఆదివారం చవితి ఉత్సవ మండపాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లడుతూ మండపాల వద్ద అశ్లీల డాన్సులు, ఘర్షణలు జరగకుండా చూసుకోవాలని, ప్రతి మండపంపై ప్రత్యేక నిఘా ఉంటుందని తెలిపారు. ఉత్సవ ప్రదేశాలలో ఇతరులకు ఇబ్బంది లేకుండా మైక్ సెట్‌లు శబ్ద నియంత్రణ చేపట్టాలని, ఊరేగింపులు, నిమజ్జనాలు రాత్రి సమయంలో చేపట్టకూడదన్నారు. నిమజ్జన సమయాలలో, ఊరేగింపులలో చిన్నపిల్లలను దూరంగా ఉంచాలన్నారు. నిమజ్జన సమయాలను పోలీసు వారికి తెలియజేయాలని, చెరువుల వద్ద నిర్దేశిత ప్రదేశాలలోనే గణేష్ ప్రతిమలను నిమజ్జనం చేయాలని ఎస్సై జయబాబు ఉత్సవ కమిటీలకు సూచించారు.

జూదరుల అరెస్ట్

జంగారెడ్డిగూడెం: పేకాటపై దాడి నిర్వహించి, ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై ఆర్. మల్లికార్జునరెడ్డి తెలిపారు. వివరాల ప్రకారం పట్టణంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ రోడ్‌లోని ఖాళీ ప్రదేశంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు దాడులు నిర్వహించి ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.5,700, 5 సెల్‌ఫోన్‌లు, నాలుగు మోటార్‌సైకిళ్ల స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు.

అర్హులకు పింఛన్ల పంపిణీ ప్రభుత్వ లక్ష్యం



లక్కవరంలో పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే ఎలీజా

జంగారెడ్డిగూడెం రూరల్: అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. మండలంలోని లక్కవరంలో కొత్తగా మంజూరైన 94 పింఛన్లను లబ్ధిదారులకు ఎమ్మెల్యే ఎలీజా చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులకు పింఛన్లు అందించేందుకు ప్రభుత్వం వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తోందన్నారు. టీడీపీ హయాంలో పింఛన్ కోసం స్థానిక టీడీపీ నాయకులను బతిమాలుకోవాల్సి వచ్చేదని, పార్టీలు, కులాలు చూసి జన్మభూమి కమిటీలు చెప్పిన వారికే పింఛన్లు ఇచ్చేవారన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన నాటినుంచి 60 ఏళ్లు నిండిన వారి వద్దకు వలంటీర్లు వచ్చి పింఛన్ పొందేందుకు అర్హత కల్పించి ప్రతినెలా ప్రభుత్వం ద్వారా పింఛన్ వచ్చేలా చేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్ల స్థలాలు, రైతు భరోసా, అమ్మ ఒడి ఇలా ప్రతిపథకాన్ని అందిస్తూ సీఎం వైఎస్ జగన్ పక్షపాత రహిత పాలన అందిస్తున్నారన్నారు. టీడీపీ హయాంలో పింఛన్ పొందాలంటే దూర ప్రాంతాల్లో ఉన్న కార్యాలయాల వద్దకు వెళ్లి తీసుకోవాల్సిన పరిస్థితి ఉండేదని, ప్రస్తుతం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకు పింఛన్లు అందించడం జరుగుతుందన్నారు. జనవరి నెల నుంచి ప్రస్తుతం అందిస్తున్న 2,750 పింఛన్‌ను రూ.3 వేలకు అందించనున్నామని తెలిపారు. అనంతరం అనారోగ్యంతో ఇంటి వద్ద చికిత్స పొందుతున్న వైఎస్సార్ సీపీ నాయకుడు దల్లి నాగేశ్వరరావుని ఎమ్మెల్యే ఎలీజా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గెల్లా వెంకటరమణ, ఎంపీపీ కొదమ జ్యోతి, జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, సచివాలయాల మండల కన్వీనర్ గురజాల పార్థసారథి, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నిమ్మ గురునాథరెడ్డి, ఉప సర్పంచ్ నిమ్మ రామకష్ణ, సొసైటీ ఛైర్మన్ బడి దుర్గారావు, వార్డు సభ్యులు కంభపు రాజేంద్రప్రసాద్, కొల్లి జోగిరాజు, పాల వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు కోటగిరి కిషోర్, వందనపు సూర్యప్రకాషరావు, చిట్టిబొమ్మ శివరామకృష్ణ, బొప్పిసీటి సూరిబాబు, చిల్లా దుర్గారెడ్డి, మల్లెల్లి సూర్యనారాయణ పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల ప్రారంభోత్సవానికి చర్యలు



గురుకుల పాఠశాల భవనాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఎలీజా

చింతలపూడి: చింతలపూడి పట్టణంలో నిర్మాణం పూర్తయిన సోషల్ వెల్ఫేర్ బాలుర గురుకుల పాఠశాల భవనాలను త్వరలోనే ప్రారంభోత్సవం చేయనున్నట్లు ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా తెలిపారు. ఆదివారం నాడు గురుకుల పాఠశాల భవనాలను ఆయన పరిశీలించారు. మొత్తం రూ.10.12 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టిన గురుకుల పాఠశాల భవనాలు పూర్తి కావచ్చాయని చెప్పారు. విద్యార్థుల డార్మెటరీ, పాఠశాల భవనాలతో పాటు వంట గది, డైనింగ్ హాలు, స్టాఫ్ క్వార్టర్లు, ప్రిన్సిపాల్ క్వార్టర్ నిర్మాణం పనులు ఇప్పటికే పూర్తయ్యాయని చెప్పారు. నూతన గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. టీడీపీ హయాంలో గురుకుల పాఠశాల నిర్మాణ పనులు ముందుకు సాగలేదని అన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఏర్పడ్డాక విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన స్పందించి గురుకుల పాఠశాల భవనాలను పూర్తి చేయడానికి ఆదేశాలు ఇచ్చారని తెలిపారు.

100 పడకల ఆసుపత్రి పరిశీలన

చింతలపూడిలో నిర్మాణంలో ఉన్న 100 పడకల ఆసుపత్రిని ఎమ్మెల్యే ఎలీజా పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ ప్రజల చిరకాల వాంఛ అయిన 100 పడకల ఆసుపత్రిని మంజూరు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి జ్ఞానారెడ్డి, పట్టణ వైఎస్సార్ సీపీ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, మండల సచివాలయాల కన్వీనర్ త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, పట్టణ సచివాలయాల కన్వీనర్ ఎస్.దుర్గారావు, వైఎస్సార్ సీపీ నాయకులు ముసునూరి వెంకటేశ్వరరావు, రావి కొండయ్య, అన్నపనేని శాంతారావు, చుండూరి నాగేశ్వరరావు, సర్పంచ్‌లు తాండ్ర రామకష్ణారావు, యడ్ల మోహన్‌రావు, ఎంపీటీసీ కె.రామారావు, జంగా చెన్నకేశవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం



ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు, ప్రజాప్రతినిధులు

కొయ్యలగూడెం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిస్తున్న పథకాలతోపాటు స్వచ్ఛంద సంస్థలు అందిస్తున్న సహాయ సహకారాలు సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని ఏఎంసీ మాజీ వైస్ ఛైర్మన్ మద్దు బాల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం బయ్యనగూడెం గ్రామంలో గత మూడు నెలలుగా నిర్వహించిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ముగింపు కార్యక్రమంలో ఆయన స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పాల్గొన్నారు. తపన ఫౌండేషన్ ఛైర్మన్ గారపాటి ఆంజనేయ చౌదరి సౌజన్యంతో ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో 70 మందికి పైగా మహిళలు శిక్షణ తీసుకొని చేతివృత్తులు, కుట్టు శిక్షణలో నైపుణ్యం కనబరిచారన్నారు. తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్వరలో రాజవరంలో కూడా కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆర్గనైజర్ ఆరేటి సత్యనారాయణ పేర్కొన్నారు. రెండు రోజులపాటు కుట్టు శిక్షణ కేంద్రంలో తయారుచేసిన వస్త్రాలను ప్రజల ప్రదర్శనార్థం ఉంచుతామని అన్నారు. బాలం సూర్యనారాయణ, బాలం నరేష్, మద్దు తేజ, విశ్వనాథ్, లింగిశెట్టి శ్రీను, కటిక రాధాకృష్ణ, వంకా కాంచనమాల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా విశ్వకర్మ జయంతి



జంగారెడ్డిగూడెం: విశ్వకర్మ జయంతిలో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి



ద్వారకాతిరుమల: శ్రీ గాయత్రి సమేత విశ్వకర్మ చిత్రపటానికి పూజలు నిర్వహిస్తున్న విశ్వబ్రాహ్మణులు



బుట్టాయగూడెం: విశ్వకర్మ జయంతి సందర్భంగా ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెంలో ఆదివారం విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం మున్సిపల్ ఛైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపారు. వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం ఛైర్మన్, మాజీ ఎంపీపీ కేసుబాబు, రెండో వార్డ్ కౌన్సిలర్ పెసరగంటి గంగ, కోడూరి రామకృష్ణ, పవన్, అద్దంకి సూరిబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు బత్తిన చిన్న, పెసరగంటి త్రిమూర్తులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెం: విశ్వకర్మ జయంతి వేడుకలు ఆదివారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వెంకయ్యపాలెం రోడ్డులోని శ్రీ కంచి కామాక్షి విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘ కార్యాలయంలో శ్రీ విశ్వకర్మ భగవానుని పూజా మహోత్సవం నిర్వహించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం సుమారు రెండు వేలమంది భక్తులకు అన్నసమారాధన జరిపారు. బయ్యన్నగూడెం, కన్నాపురం గ్రామాలలో జయంతి వేడుకలు, యజ్ఞ మహోత్సవాలు నిర్వహించారు.

పోలవరం రూరల్: పోలవరంలో కనకదుర్గ కార్పెంటర్స్ వడ్రంగి మేస్త్రీల సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి నిర్వహించారు. ఎన్టీఆర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ నందు విశ్వకర్మ విగ్రహానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. ఎంపీపీ సుంకర వెంకట్ రెడ్డి సంఘ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. స్వామివారి విగ్రహాన్ని గ్రామంలో ఊరేగించారు. అనంతరం అన్నసమారాధన చేశారు. సంఘ అధ్యక్షుడు తుమ్మరాడ పోసి బాబు, ఉపాధ్యక్షుడు లింగోజు భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ద్వారకాతిరుమల: మండల విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ గాయత్రి సమేత విశ్వకర్మ ఆరాధనా, యజ్ఞ మహోత్సవాలను స్థానిక ఆళ్వార్ సదనంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా సంఘ నేతలు సుగంధభరిత పుష్పమాలికలతో విశ్వకర్మ చిత్రపటాన్ని అలంకరించారు. అనంతరం పూజాధికాలను జరిపారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో గాయత్రీ సమేత విశ్వకర్మ చిత్రపటాన్ని ఉంచి, మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ క్షేత్ర పురవీధుల్లో ఊరేగించారు. విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘ నేతలు రామాయణం కేశవాచారి, ఆలంపల్లి వీరాచారి, కొక్కొండ శ్రీనివాసరావు, ర్యాలి వెంకట్రావు, వేమవరపు శేషాచార్యులు, భగీరద సత్యన్నారాయణ, అధిక సంఖ్యలో విశ్వబ్రాహ్మణులు పాల్గొన్నారు.

బుట్టాయగూడెం: బుట్టాయగూడెంలో విశ్వకర్మ జయంతి వేడుకలను శ్రీ గాయత్రి వీరబ్రహ్మేంద్ర స్వామి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. బీసీ కాలనీ సమీపంలో కొమ్ముగూడెం అడ్డరోడ్డు వద్ద నిర్మిస్తున్న నూతన ఆలయం వద్ద ఉదయం ప్రత్యేక పూజలు చేసి అనంతరం బుట్టాయగూడెం గ్రామంలో తీన్మార్ డప్పులతో భారీ ఊరేగింపు నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘాల నాయకులు గుడివాడ నాగేశ్వరరావు, దోలా వెంకటేశ్వరరావు, దాస్తో శ్రీనివాస్, రామాయణం సుబ్బారావు, శీలమంతుల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు.

కుక్కునూరు: సనాతన ధర్మానికి మూలకర్త విశ్వకర్మ అని విశ్వకర్మ సంఘం కుక్కునూరు మండల అధ్యక్షుడు మైసాక్షి వెంకటాచారి అన్నారు. ఆదివారం సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మైసాక్షి వెంకటాచారి మాట్లాడుతూ సూర్యుడు కన్యారాశిలో ప్రవేశించినప్పుడు విశ్వకర్మ జయంతిని నిర్వహిస్తామన్నారు. విశ్వకర్మ జయంతిని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహించాలని సూచించడం ఆనందదాయకమన్నారు. సంఘం సభ్యులు శ్రీరాముల వెంకటాచారి, రాము, అనుకోరు అశోక్, సురేష్, బీజేపీ జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడు కుంజా వెంకట నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన పోతునూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు

దెందులూరు: దెందులూరు మండలం పోతునూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికయ్యారని పోతునూరు ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్, స్కూల్ గేమ్స్ అసోసియేషన్ జిల్లా జాయింట్ సెక్రటరీ కృష్ణారావు అన్నారు. అండర్-17 బాలుర విభాగంలో రాఘవేంద్ర, వీ.తంబి, బాబు, అండర్-17 బాలికల విభాగంలో ఎస్.లావణ్య, డీ.లాస్య, ఎన్. సులోచన ఎంపికయ్యారన్నారు. ఈ నెల 21 నుంచి విజయవాడలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. పోటీదారులను హెచ్‌ఎం. మధుసూదనరావు, ఎంపీపీ బొమ్మనబోయిన సుమలత, సర్పంచ్ బోదుల స్వరూప్, సొసైటీ ఛైర్మన్ డీఎస్‌వీడీ ప్రసాద్ (బజ్జి), ఎంపీటీసీ సున్నా నరేష్, పేరెంట్స్ కమిటీ ఛైర్‌పర్సన్ రమేష్ అభినందించారు.

విద్యతోనే ఆర్థిక, సామాజికాభివృద్ధి

ఏలూరు టౌన్: విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు కృషి చేయాలని ఏలూరు నగర తూర్పుకాపు పరిరక్షణ కమిటీ ఛైర్మన్, సంఘ పెద్దలు బంకా ప్రసాద్ అన్నారు. ఏలూరు నగర తూర్పుకాపు విద్య విజ్ఞాన అభివృద్ధి సంఘం అధ్యక్షుడు లంక వెంకట రామ్మోహనరావు అధ్యక్షతన తూర్పుకాపు పేద విద్యార్థులు, మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. తూర్పుకాపుల్లో ఎంబీబీఎస్, బీడీఎస్ పూర్తిచేసి సేవలు అందిస్తున్న పలువురు వైద్యులను ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. డాక్టర్ తుమరాడ మనోజ్, డాక్టర్ తుమరాడ ప్రశాంత్, డాక్టర్ ఎక్కడు రమాకాంత్, డార్టర్ బౌరోతు మాన్విత, డాక్టర్ పిన్నింటి పూజా మహేశ్వరిని సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యతోనే సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నగర కార్యదర్శి ఆలజంగి శ్రీనివాసరావు, వైస్ ఛైర్మన్ పిన్నింటి మహేష్, గౌరవాధ్యక్షుడు మజ్జి కాంతారావు, సామంతుల లక్ష్మణరావు, కార్పొరేటర్ తుమరాడ స్రవంతి, కార్పొరేటర్ కత్తిరి రామ్మోహనరావు, రంగబాబు, ఏఎంసీ డైరెక్టర్ సాసుపల్లి యుగంధర్‌ప్రసాద్, డోల గురుమూర్తి, బంకా రామ్మోహనరావు, బౌరోతు బాలాజీ, గొర్ల సాంబశివరావు తదితరులు ఉన్నారు.